**కథ**

# [illegible]

**ఐదు వందలమంది పట్టే ఆ ఆడిటోరియం నిండి వుంది, సంగీతాభిమానులతో. జాహ్నవి వీణని శృతి చేసుకుని, హంసధ్వనిలో మొదలుపెట్టి, వరాళితో విరామం తీసుకుంది. కరతాళధ్వనులు ఇంకా ఆగకుండానే కామెంట్స్ సాగుతున్నాయి. “అపర సంగీత సరస్వతండీ! సరస్వతీ మానస పుత్రిక! లేకపోతే ఇంత అద్భుతంగా ఎలా వాయిస్తారు? ఆ అందం మాత్రం, సాక్షాత్తూ సరస్వతీదేవి, ఈ ‘సరస్వతీ కళానిలయం’లోకి దిగొచ్చినట్లు లేదూ! ఈవిడ భర్త ఎంతదృష్టవంతుడో!” మొదటి వరుసలో ఫ్రెండు దీప్తితోపాటు కూర్చుని వున్న శృతికి ఈ కామెంట్సు వింటుంటే, నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.**

‘కదన కుతూహలం’తో జాహ్నవి కచేరీ ముగించేసరికి వెల్లువెత్తినై కరతాళధ్వనులు. అన్ని కరతాళాల మధ్య జాహ్నవికీ, ఆమె కూతురు శృతికీ తెలిసిన ఒకే ఒక్క తాళం లోపం. ఆ లోపమే కచ్చేరీలోనూ పూడ్చలేనిది, తీర్చలేనిదీ అని వాళ్ళిద్దరికీ తెల్సు. అది శృతి తండ్రి రాజగోపాల్‌ది. అతడే కచేరీకి రాడు. సంగీతం పట్ల ఇంటరెస్టూ, తన భార్య ప్రతిభపట్ల గౌరవమూ రెండూ లేవతడికి.

★ ★ ★

పి.జి.ఎగ్జామ్స్ పూర్తయినాయి. శృతి తీరిగ్గా తన గదిలో రెండు నెలలపాటు పసిబిడ్డకి దూరమైన తల్లిలా, తల్లి వీణని ప్రియంగా చేతుల్లోకి తీసుకుని, లలిత రాగాన్ని లలిత మధురంగా తన్మయురాలై ఆలపిస్తోంది. ఆమెతో మాట్లాడాలని అప్పుడే ఆ గదిలోకి వచ్చిన జాహ్నవిని, చేయి తిరిగిన శిల్పి జాగ్రత్తగా చెక్కిన పాల రాతిశిల్పం ప్రాణం పోసుకున్నట్లున్న, ఈ అపరంజికి తల్లినన్న భావనే, పులకింప చేస్తోంది. అందునా, తనకి ప్రాణమైన వీణంటే, ఆమె మక్కువ చూపటం మరీ సంతోషదాయకం.

తమ అభిరుచులను గౌరవించటమేగాక, అలవర్చుకున్న బిడ్డల పట్ల, ఏ కన్నవాళ్ళ ప్రేమ పెల్లుబకదు? తాను వాయిస్తున్న కీర్తనని పూర్తిచేసి, తల్లి వంక చిరునవ్వుతో చూసింది శృతి. ‘‘శృతి! ప్రణయ్ మీద నీ అభిప్రాయమేమిటి?’’ తానొచ్చిన విషయాన్ని ప్రారంభిస్తూ శృతి కళ్ళల్లోకే చూస్తూ అడిగింది జాహ్నవి. తండ్రికి బిజినెస్‌లో పార్టనర్ అయిన ప్రహ్లాదరావుకొడుకు ప్రణయ్. వాళ్ళతో తమ ఫ్యామిలీకి పదేళ్ళుగా స్నేహ సంబంధాలున్నాయి. ఇపుడు తల్లి కొత్తగా తననీ ప్రశ్న వేయటం అంతరార్థాన్నర్థం చేసుకోలేనంత అమాయకురాలు కాదు తను. అయినా, కొంత చిలిపితనం మేళవించి, ‘‘ద గ్రేట్ బిజినెస్ మాగ్నెట్! ప్రహ్లాదరావుగారి ముద్దుల కొడుకు. ఈమధ్యే ఫారిన్‌లో బిజినెస్ మానేజిమెంటు కోర్సు చదివొచ్చిన, డబ్బు సంపాదనే ధ్యేయంగా గల తండ్రికి దగ్గ తనయుడు. ఏమాత్రం సున్నితమైన భావాలు, టేస్టులేని, ప్రమీలాదేవిగారి అనుంగు పుత్రుడు. ‘కొత్తొక వింత, పాత పూర్తి గారోత’ అనే మోడరన్ కల్చర్‌కి ప్రతీకలాంటివాడు. చాలా ఇంకేమన్నా ఇన్‌ఫర్‌మేషన్ కావాలా?’’ వీణ ప్రక్కన పెట్టొచ్చి, తల్లి ప్రక్కనే కూర్చుని ఆమె మొహంలోకి చూస్తూ అంటున్న కూతురితో-

‘‘శృతి! మీ డాడీ నీ పెళ్ళి ప్రణయ్‌తో ఖాయం చేస్తారుట. వచ్చే సోమవారం ఎంగేజిమెంటుట. నీకు చెప్పమన్నారు డాడీ’’ దిగులుగా చెప్పింది జాహ్నవి కూతురి మొహంలోకి చూడకుండా, తలవంచుకుని.

శృతి మొహంలో క్షణంలో రంగులు మారిపోయి, ఆవేశంతో ముఖం ఎర్రబడగా-

‘‘అంటే...అంటే నాకు మాట మాత్రం చెప్పక్కర్లేదా మమ్మీ? అసలు నాకంటూ ఒక మనసూ ఇష్టాయిష్టాలు వుండవా? పెళ్ళి నా జీవితానికి సంబంధించిన విషయం. పూర్తిగా నా పర్సనల్ వ్యవహారం. ఇందులో నా ప్రమేయం లేకుండా అసలు మీరు ఎలా మాటిచ్చారు వాళ్ళకి?’’ సీరియస్‌గా అంది.

‘‘ఇచ్చింది నేను కాదు, డాడీ. మన అభిప్రాయాలకి ఆయనెప్పుడు విలువిచ్చారని? శృతీ! ఇపుడు నీ నిర్ణయం డాడీకి పాజిటివ్‌గా వుండి తీరాలిట. ఆయన్నెదిరించే ధైర్యం నాకు లేదు. ప్రణయ్ అంటే ఆయనకెంత అభిమానమో, ఇష్టమో నీకు తెలీంది కాదు.

శృతీ! నీ మనసు నాకు తెలుసు. నీ అభిప్రాయాలకి విలువివ్వనిదీ, ఈ నిర్ణయం తీసుకుందీ మీ డాడీ. నేను కాదు. ఆడపిల్ల పెళ్ళి విషయంలో తల్లిదండ్రుల అభిప్రాయాలు వేర్వేరుగా వుంటాయి. వరుడిలో గుణం తల్లి చూస్తే తండ్రి ధనం చూస్తాడు. పెళ్ళి విషయంలో కూతురి మనస్సుకి ప్రాధాన్యత యిచ్చేది తల్లే శృతి. అయినా ప్రణయ్‌కేం తక్కువని? నీవిష్టపడక పోవటానికి? అందం, ఆస్తి, అంతస్థు, పర్సనాలిటీ, చదువు అన్నీ వున్న అతడికి నీమీద ఇష్టమూ వుంది. అంతకంటే ఇంకేం కావాలి? అందునా, నువ్వు మాకు ఏకైక సంతానానివి. మాకు తెల్సున్న ఫ్యామిలీలో ఇస్తే, మా కనుసన్నల్లో వుంటావు. నిన్ను దూరం చేసుకుని, మేముండగలమా? అని మీ డాడీ వుద్దేశ్యం కావచ్చు.’’

‘‘అతడికి నామీదున్న ఇష్టంలాంటిదింకా చాలామంది గాళ్‌ఫ్రెండ్సు మీదుంది. ఐనా, నన్నే పెళ్ళాడతానంటున్నాడంటే, నేను మీకొక్కత్తెనే కూతుర్ని కావటాన. డాడీ ప్రాపర్టీ అంతా వాళ్ళకే వస్తుందన్న స్వార్థం లేదంటావా? అతడు కేవలం నా ద్వారా సంక్రమించే ఆస్తిని, నా అందాన్ని ఇష్టపడ్తున్నాడే కాని, అతడికి, నాకు అభిరుచుల్లోను, అలవాట్లలోను ఎంత వైరుధ్యముందో నీకు తెలీదా? డాడీలో ఏం తక్కువయి నువ్వింత వుదాశీనత, నిర్లిప్తతలో బ్రతుకుతున్నావు? నీ అశాంతినీ, అలజడిని సంగీతం ద్వారా కప్పిపుచ్చుతున్నావు. నాన్నెప్పుడైనా నీతో ప్రేమగా మాట్లాడాడా? నీ సుఖసంతోషాల కోసం నిన్నెక్కడికైనా తీసికెళ్ళాడా? భార్యాభర్తల మధ్య వుండవలసిన సున్నితమైన అనురాగ బంధం మీ మధ్య వుందా? దీనిక్కారణం మీ మధ్యవున్న అభిప్రాయ భేదాలు కాదూ?’’

శృతి సంధిస్తున్న ఒక్కో ప్రశ్నా తనకి శరపరంపరలా తగుల్తోంటే, జవాబు చెప్పలేని జాహ్నవి అంతరంగం మూగవోయింది.

★ ★ ★

‘‘పార్టీ వుంది! రాత్రి నేనొచ్చేసరికి లేటవుతుంది. నాకోసం చూడొద్దు’’ గ్రేకలర్ సూట్‌పై

(స్ప్రే) చేసుకుంటూ అన్నాడు రాజగోపాల్, డ్రెస్సింగ్ టేబిల్ ముందు నిల్చుని.

''ఇవాళ మన పెళ్ళి రోజు. మీకిష్టమైన డిషెస్ చేయించాను. మధ్యాహ్నమూ, ఇంట్లో భోంచే యలేదు మీరు'' ఆమె కళ్ళలోని అర్థింపు అర్థ మైనా ''ఈ వయసులో కూడా-ఈ సెలబ్రేషనం తవసరమా?'' అన్నాడు వ్యంగ్యంగా. ఆ మాట ఛెళ్ళున కొరడాదెబ్బలా తగలగా ''ఈ వయ సులో మీరే సరదాలు మానుకున్నారు? ఆ 'సరదా'ల్లో భాగం లేదూ. ఈ రోజు మీ పి.ఏ. బర్త్ డే పార్టీ? ఏ జన్మలో ఏం పాపం చేశానో, ఈ జన్మకిలాంటి రక్తి, అనురక్తీ లేని సంసారం చేస్తున్నాను'' భర్త బయల్దేరు తుంటే అతడి వెనకే నడుస్తూ అన్నది జాహ్నవి.

''తెల్సుకున్నావుగా! నీ సంగీ తంలో శాంతిని వెదుక్కుంటూ బ్రతుకు''


''ఔను! మీరివ్వని శాంతి సౌఖ్యాలు నాకీ సంగీతంలోనే దొరికాయి మరి''

''నా సుఖసంతోషాలు నేనెక్కడ పొందాలో నాకు బాగా తెల్సు'' విసు రుగా కారు డోరు మూసుకున్నాడు రాజగోపాల్.

వద్దనుకున్నా చెవులకి సోకిన తల్లిదం డ్రుల సంభాషణ మళ్ళీ అలజడి రేపింది మనసులో శ్రుతికి. తనకి వూహ తెలి శాక వాళ్ళిద్దరూ ప్రేమగా మాట్లా డుకుంటే వినలేదు. అమ్మ అద్భుతంగా వాయించే వీణా రవాన్ని డాడీ ఎప్పుడూ వినడు. తనకి శాస్త్రీయ సంగీతమంటే చులకన కావచ్చు. కానీ తన భార్యలోని టాలెంటుని పొగిడే పెద్ద మనసూ లేదు. అమ్మకేం తక్కువ? అందం, సంస్కారం, శాంతం మూర్తీభవించినట్లుండే అమ్మలో డాడీకి నచ్చనిదేవిటి? అమ్మపట్ల ఎందుకంత నిర్లక్ష్యం? అమ్మకెంత శాంతమో, ఆయనకంత కోపం. ఆ గంభీరత, ప్రతి దానికీ చిరాకుపడే స్వభావం డాడీకి తనని దూరంగా వుంచుతాయి. మంచి భర్తకాగల్గిన మగవాడే, మంచి తండ్రీ కాగల డేమో- ఆలోచిస్తోంది శ్రుతి.

★ ★ ★

రెండేళ్ళు చదువు గురించి, స్టేట్స్‌కి వెళ్ళబో తున్న రాజగోపాల్‌కి, మేనరికం పేరిట అతడి కిష్టం లేకపోయినా జాహ్నవితో పెళ్ళి చేశారు. ఫారిన్ కల్చర్‌ని బాగా వంటబట్టించుకొచ్చిన అత డికి జాహ్నవి పట్ల విముఖత ఇంకా పెరిగింది. స్కూల్ ఫైనల్‌తో చదువు ఆపించి, ఆమెను కాపు




రానికి పంపారు. జాయింటు ఫ్యామిలీలో ఆమె చదువు కంటిన్యూ చేయలేకపోయింది. నేర్చుకున్న సంగీ తాన్నే, అతడికిష్టంలేకపోయినా సాధన చేసి, డిప్లొమా పాస్ ఐంది. భార్య చదువుకుని, మోడ్ర న్‌గా వుండాలన్నది అతడి అభిమతమైతే, అందుకు పూర్తి విరుద్ధంగా నిరాడంబరంగా వుండటం ఆమెకిష్టం. తనకి చదువురాని పల్లె టూరి మొద్దుని కట్టబెట్టారన్న కసి, వుక్రోషం ఆమెపట్ల నిర్లక్ష్యాన్ని పెంచాయి రాజగోపాల్‌కి. తనతో ఆమె నెక్కడికీ తీసుకువెళ్ళేవాడు కాదు. ఆమెని భార్య అని చెప్పుకుంటే తన పరువుకి భంగమని భావించేవాడు. అతడు తన పట్ల చూపిస్తున్న వుదాశీనతని, నిర్లక్ష్యాన్ని, ఆ ప్రేమ రాహిత్యాన్ని సంగీతంలోను, శ్రుతి పుట్టాక ఆమె తోను మర్చిపోగల్గింది జాహ్నవి.

చదువురానీ, పల్లెటూరి మొద్దుగా తనతో బయటికి తీసికెళ్ళటం కూడా ఇష్టంలేని రాజగోపాల్ చిత్రంగా జాహ్నవి తన సంగీతం ద్వారా బాహ్య ప్రపంచంలో గుర్తింపు పొందటాన్ని సహించలేకపోయాడు. వీణకచేరి లివ్వడం పట్ల అభ్యంతరం తెల్పాడు. కానీ ఈ విషయంలో ఆమె భర్త నెదిరించింది. అలవాట్లు, అభిరుచులు, భావాలు ఎందులోను పొంతనలేని వారి మధ్య గల పరస్పర భావ వైరుధ్యం అన్యోన్య తని, అవగాహనని దూరం చేసింది. చేస్తూనే వుంది. భిన్న ధృవాల్లాంటి వ్యక్తులు భార్యాభర్త లుగా కల్సి కాపురం చేయాల్సి రావడం ఈ ప్రపం చంలోని శతకోటి దురదృష్టాల్లో మొదటిదని జాహ్నవి అనుకుంటూ వుంటుంది.

'యమన్ కళ్యాణ్' రాగం ప్రఫుల్ వ్రేలికొసలన వూపిరి పోసుకుని, శ్రుతినో అద్భుత రస ఝురిలో ముంచి వేసింది. అలుపు, అలసట లేకుండా, పెదవులపై చిరునవ్వు చెదరకుండా, రెండు గంటలపాటు సాగిన అతడి సితార వాద నలో తన్మయురాలై, వెల్లువలా వినవస్తున్న శ్రోతల కరతాళ ధ్వనుల మధ్య ఈ లోకంలోకొచ్చింది శ్రుతి.

**శ్రీపాద విజయలక్ష్మిప్రసాద్**

ఏదో ట్రాన్స్‌లో వున్నట్లు కామ్‌గా వున్న శృతితో ''ఏ లోకంలో వున్నావు శృతీ! ఇంకా ఆ సితార్ ధ్వని తరంగాల నుండి తేరుకోలేదు! అసలు మీ కళాకారులంతా ఇంతే. మిమ్మల్ని మీరు పోగొట్టుకున్నట్టేదో ప్రత్యేకమైన భావనా జగత్తులో విహరిస్తుంటారు. ఏయ్! శృతి, ఎక్కడాలోచిస్తున్నావే!'' అన్నది దీప్తి రెట్టిస్తూ.




''ఔను! అతడి చేతుల్లో సితారని నేనై, ప్రణయ రాగాల్ని పలికించుకోవాలని, నా రాగ విపంచి అతడయి, రసరమ్య రాగాలు పలకాలని'' మనసు మూగగా పలవరిస్తోంటే ''ఆ నాకంత సీనేం లేదులే. అదేదో మీ ప్రఫుల్‌కే చెల్లాలి'' శృతి అన్నది. అంతలో దీప్తి స్టాప్ రావటంతో ఆమెని డ్రాప్ చేసి, ముందుకు కదిలింది శృతి. 'దీప్తి ఏమనుకుందో! మనసంతా ఎలమావి చిగుర్లు కడుపునిండాలని, కూయలేని కోయిలలా, అద్భుతమైన అతడి సితార నాదం మనసంతా నిండిపోయి పదే పదే చెవుల్లో ప్రతిధ్వనిస్తోంది. మూడేళ్ళ క్రితం తన కజిన్ బ్రదర్‌గా ప్రఫుల్‌ని పరిచయం చేసింది దీప్తి. మాటల్లో మృదుత్వం, నడవడిలో నిరాడంబరత్వం, స్వభావంలో సరళత్వం, అతడితో స్నేహాన్ని ప్రోత్సహించాయి' ప్రఫుల్‌తో పరిచయాన్ని నెమరు వేసింది మనసు.

★ ★ ★

కాలేజి నుంచొస్తూ, 'స్కూల్ ఫర్ ది డంబ్ అండ్ డెఫ్'లోకి ఎంటరవుతున్న ప్రఫుల్‌ని చూసి ఆగింది శృతి. ఆటోని పంపించేసి, తాను లోపలికెళ్ళి, ప్రఫుల్‌ని కలిసేసరికి పిల్లలకి స్వీట్స్, చాక్‌లెట్స్ పంచుతూ ఎంతో వుల్లాసంగా కన్పించాడు. అరగంట తర్వాత బయటికొచ్చి, ''శృతీ! ఆరోగ్యవంతమయిన దేహంతో బాటు తెలివి, సంస్కారం అన్నీ పొందిన మనం, శాపగ్రస్థుల్లాంటి ఈ చిన్నారులకు మనకు చేతనైనంత చేయూతనివ్వడం మానవతా ధర్మమేగాక, ఆ సర్వాంతర్యామికి కృతజ్ఞత తెల్పుకోవడం కూడా అని భావిస్తాను. నా కష్టార్జితంలో కొంత ప్రతి పుట్టినరోజు వీరి సంక్షేమానికి ఇచ్చి, వీళ్ళతో కొంతసేపుగడుపుతాను. కల్లాకపటం తెలీని ఈ చిన్నారులతో గడిపే ఈ కాస్త సమయం నాకత్యంతానందదాయకం శృతీ! ఆ అన్నట్లు..నిన్న మీ కాలేజ్ ప్రోగ్రాంలో వీణ చాలా బాగా వాయించారు. ముఖ్యంగా 'హిందోళ'కి అద్భుతమైన స్వరకల్పన చేసి, మొత్తానికి 'జాహ్నవి'గారి కూతుర్ననిపించుకున్నారు సుమా. అయినా పులిపిల్ల పిల్లైలాగవుతుంది?''


''ఆ పొగడ్తలు చాల్లెండి. పండిత పుత్రః పరమశుంఠః అనిపించుకొనాల్సొస్తుందని మరీ బొత్తిగా శుంఠననిపించుకోకుండా, ఏదో కాస్త నేర్చుకున్నాను. అభిమన్యుడు వాళ్ళమ్మ గర్భంలో వుండే పద్మవ్యూహంలో ప్రవేశించడమెలాగో వినేసినట్లు, నేను పుట్టకుండానే అమ్మ వీణారవాల్నీ, రాగాలనీ వినీ, వినీ పుడుతూనే వీణా ప్రియనయ్యాను. ఇందులో ఏంవుంది గొప్పదనం? ఎలాంటి సంగీతపు బ్యాక్‌గ్రవుండూ, సపోర్టు లేకపోయినా సితార్‌లో మీరింత ప్రావీణ్యాన్ని సంపాదించారంటే గొప్పకాని, ఛార్టెర్డ్ ఎకౌంటెంట్ లాంటి కష్టసాధ్యమైన కోర్సు చదువుతూ, నేర్చుకున్నారంటే, అదింకా పొగడవల్సిన సంగతి. కాదంటారా?''

''మనసుంటే మార్గముా వుంటుంది శృతీ! సాధించాలనే పట్టుదలా, దీక్ష ముఖ్యం. అవునూ ఇవాళేమిటే, నన్నూ భట్రాజూ, మిమ్మల్ని భట్రాణీ ఆవహించినట్లు, ఇలా పరస్పరం పొగుడుకుంటున్నాం?'' నవ్వుతూ అన్నాడు ప్రఫుల్.

అతడన్న తీరుకి మనసారా నవ్వుతూ అంతలోనే గుర్తొచ్చినట్లు వాచీ చూసుకుని, ''మైగాడ్, ఆరయింది టైం. మీతో మాట్లాడ్తుంటే టైమే తెలియదు ప్రఫుల్! డాడీ షాపింగ్‌కెళ్ళాలన్నారు. ఏదో గిఫ్ట్ ఆర్టికల్ కొనాలిట. ఓ.కె. బై.'' అంటూ గబగబా నడుస్తూ, అతడు డ్రాప్ చేస్తానంటున్నా వినకుండా ఆటోని పిల్చింది శృతి.

★ ★ ★

అది ప్రణయ్ అమెరికా నుండి తిరిగివచ్చిన సందర్భంలో ప్రహ్లాదరావ్ ఇస్తున్న పార్టీ. లానంతా విద్యుద్దీపాల తోరణాలతో



## తీరికలేని తార

కోర్టు గొడవలు ముగిసిన తరువాత 'కరిష్మా-ది మిరాకిల్స్ ఆఫ్ డెస్టినీ' సీరియల్‌తో జనం ముందుకి వచ్చిన కరిష్మాకి ఇప్పుడు క్షణం కూడా తీరికలేదంటోంది. పబ్లిసిటీ విషయంలో కూడా చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్న కరిష్మా బాలీవుడ్‌లో వరుస ఆఫర్లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఒక పక్క సీరియల్ షూటింగ్ కోసం తిరుగుతున్న కరిష్మా, ఇప్పుడు 'మేరా జీవన్ సాథీ' చిత్రంలో నటిస్తోంది. ఇకనుంచి తాను చక్కటి ప్రణాళికతో కెరీర్‌ని కొనసాగిస్తానని చెబుతున్న కరిష్మాలో ఒకరకమైన కసి కన్పిస్తోంది. ఏదో సాధించాలన్న పట్టుదలతో ఆమె విజయపథం వైపు సాగుతోంది.


అలంకరించి వుంది. ఆ విద్యుద్దీపాల కాంతులతో పోటీ పడ్తున్నట్లున్నాయి అక్కడున్న ఆడవాళ్ళు ధరించిన నగలు, దుస్తుల తాలూకు తళుకులు. మెడలో సన్నని బంగారు చైన్, లావెండర్ కలర్ ప్లెయిన్ సిల్కు చీరలో శ్రుతి, జరీ వున్న నేత చీర, కొద్దిపాటి నగలతో జాహ్నవి ప్రవేశించగానే

## ఇద్దరూ ఇద్దరే!

**కొంతమంది తారలు కొన్నిపాత్రలు చేయడానికి వెనుకంజవేస్తుంటారు. మరి కొంతమంది తమ ఇమేజ్ పాడవుతుందని ఊరకుంటారు. బాలీవుడ్‌లో ఇప్పుడు కరీనా సంచలనానికి కేంద్రబిందువు అయింది. 'చమేలీ' చిత్రంలో కరీనా వేశ్య పాత్ర పోషిస్తోంది. ప్రీతీష్‌నందీ కమ్యూనికేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం కోసం ఆమె సాహసం చేస్తోంది. 'ఇలాంటి పాత్రలు చేయడానికి కుటుంబపరంగా ఏ విధమైన అభ్యంతరాలు ఎదురవ్వలేదా?' అని అడిగితే చాలా ఎదురయ్యాయంటోంది కరీనా. అయితే తాను చాలాకాలం నుంచి పాత్రలో ఇమిడిపోయే క్యారెక్టర్‌కోసం ఎదురుచూస్తున్నాను. అది ఇన్నాళ్ళకి లభించింది. నాకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానంటోంది కరీనా. కరిష్మా అటు బుల్లితెరపై సంచలనాలు సృష్టిస్తుండగా కరీనా ఇలా డేర్ అండ్ డేషింగ్ పాత్రలతో అందర్నీ ఆకట్టుకుంటోంది.**

ప్రమీల, కూతుళ్ళు కళ్ళు చిట్లించి మరీ చూసిన చూపుల్లోని హేళనని శ్రుతి, జాహ్నవీ గమనించక పోలేదు. అంతలో ప్రమీల ''శ్రుతీ! ఒక్కసారి లోపలికి రా! నీతో పనుంది'' అంటూ శ్రుతి జబ్బ పట్టుకుని లోపలికి తీసికెళ్ళి, బీరువా తీసి బెనారస్ పట్టుచీర, మేచింగ్ నెక్లెస్ సెట్టు మంచం మీద పెట్టి ''శ్రుతీ! ఇలాంటి పార్టీకి ఇలాగేనా తయారయేది? మీ అమ్మ నిన్ను అక్షరాలా తన కూతుర్లా పెంచుతోంది. ప్రణయ్‌కి ఇంతటి సింప్లిసిటీ నచ్చదు. మాక్కూడా. వాడి కోసం నువ్వు నీ అలవాట్లు, అభిరుచులు మార్చుకుని తీరాలి'' శాసిస్తోన్నట్లే అని, తలుపు దగ్గరికి లాగి ఆవిడ వెళ్ళగానే, అరికాలిమంట నెత్తికెక్కినట్లు కాగా,

'అసలు ఏమిటి వీళ్ళ వుద్దేశ్యం? పెళ్ళి కాకుండానే నా మీదింత జులుం చెలాయిస్తున్న వాళ్ళు, రేప్పెళ్ళయ్యాక, నా వ్యక్తిత్వానికి సమూలంగా సమాధి కట్టరనెక్కడుంది? అసలీ తప్పంతా అమ్మా, నాన్నలది కాదూ! వీళ్ళకి మాటిచ్చే ముందు నా అభిప్రాయం అడిగారా? హు! నాకన్న వాళ్ళే, నా వ్యక్తిత్వానికి విలువీయనపుడిక వీళ్ళెంత? లేదు. ఎవరేమనుకున్నా సరే. తను ఎవరికోసమూ బ్రతకదు. తనకోసం తనకి నచ్చినట్లే తను బ్రతుకుతుంది' స్థిరంగా అనుకుంటూ, వాటినలాగే మంచం మీద వదిలి, వచ్చేసింది. ప్రమీల, కూతుళ్ళేగాక ప్రణయ్, తన తండ్రి కూడా తనను మింగేసేలా



చూస్తోంటే, ఆ కృత్రిమ అందాలు, పలకరింపులతో కూడిన ఆ ఖరీదైన వాతావరణంలో తానో తీర్థంలో తప్పిపోయిన మేక పిల్లలా అన్పిస్తోంటే యధాలాపంగా చూపు తిప్పిన శ్రుతికి అక్కడ ప్రత్యక్షమైన ప్రఫుల్ రాక మండువేసవిలో చిరుజల్లులా హాయిగా తోచింది.

అంతట్లోకే ప్రహ్లాదరావు-

''లేడీస్, అండ్ జంటిల్మెన్! మా కంపెనీ ఎంప్లాయి అయిన మిస్టర్ ప్రఫుల్ ఈ సాయంత్రాన్ని- తన సితార్ వాదనతో రసవంతం గావిస్తారు'' అన్న ఎనౌన్స్‌మెంట్ విని, ఆశ్చర్యానికి లోనయింది. 'ఇతడు పనిచేసేది మా కంపెనీలోనా! ఎప్పుడూ చెప్పలేదే! అసలు తానెప్పుడడిగిందని! ఎప్పుడు కల్సినా సంగీతం గురించీ, ప్రోగ్రామ్స్ గురించీ తప్ప, వేరే టాపిక్ వచ్చిందెప్పుడు తమ మధ్య'. శ్రుతి ఆలోచనల నించి, తేరుకొనేసరికి 'మేఘమల్హార్' మృదు మధురంగా అతడి వ్రేలికొసల నుండి జాలువారుతోంది. ఎవరో సంగీతం పట్ల మక్కువున్న కొద్దిమంది తప్ప, మిగిలిన వాళ్ళు తిరిగి కబుర్లలో పడ్డారు.

''శ్రుతీ! అలా దూరంగా కూర్చుని మాట్లాడుకుందాం రారాదూ! ఎంతసేపు వింటాం?'' ఆమె భుజం మీద పడ్డ ప్రణయ్ చేతిని సున్నితంగా తోసేసి-

''సారీ! తర్వాత మాట్లాడతాను. నాకిష్టమైన రాగమిది. ప్లీజ్, డోంట్ డిస్టర్బ్ మి'' అన్న శ్రుతిని, సీరియస్‌గా చూసి, అంతలో అతడి ఫ్రెండ్ వస్తూండటంతో ''హాయ్! వినయ్'' అంటూ అటు కదిలాడు ప్రణయ్.

★ ★ ★

''మమ్మీ! ప్రమీల ఆంటీ పద్ధతి నాకేం నచ్చలేదు. నా గురించి అసలావిడేమనుకుంటోంది? నేనో వ్యక్తిత్వం లేని మరబొమ్మనీ, వాళ్ళకెలా ఇష్టమైతే అలా నన్ను మార్చుకోవచ్చు అనుకుంటోందా? అసలు ఈ చనువంతా వాళ్ళకిచ్చింది మీరు కాదూ! ప్రణయ్ మీ స్టేటస్‌కి తగ్గవాడైతే చాలా! నా వ్యక్తిత్వాన్ని గౌరవించేవాడూ, నన్ను నన్నుగా ఇష్టపడేవాడూ అయిన వ్యక్తినే చేసుకుంటానుగానీ, ఇలా వాళ్ళిష్టాలకనుగుణంగానే నేనుండి తీరాలనే వాడిని నేను జీవిత భాగస్వామిగా అంగీకరించలేను'' అసహనంగా చెప్పింది శ్రుతి.

''ఆవిడన్నదాంట్లో తప్పేం వుంది? తను కాబోయే కోడలిగా నిన్ను తమ స్టేటస్‌కి తగ్గట్లు అందరికీ చూపించాలనుకుని వుంటుంది''

''ఆ మాట తప్పంటున్నాను. నా ప్రమేయం లేకుండా మీరంత మీరు నిర్ణయాలు తీసుకోవటానికి, నేను పదహారేళ్ళ వ్యక్తిత్వం వికసించని యువతిని కాను. పెళ్ళి పట్ల నా ఆశలు, ఆశయాలు నాకున్నాయి.''

''మమ్మీ! ప్రణయ్ మీ స్టేటస్‌కి తగిన వాడయితే కావచ్చుగానీ, నా మనస్తత్వానికి తగినవాడు కాడు. అది తెల్సి కూడా నా పెళ్ళి విషయంలో నువ్వు డాడీని సపోర్టు చేయాలనే ఎందుకనుకుంటున్నావు?''

''నీ అభిరుచులకు తగినవాడూ, నీ వ్యక్తిత్వాన్ని గౌరవించే వాడూ అయిన వుత్తముడు నీకు భర్తగా రావాలనే కోరుకుంటున్నాను శృతీ! కానీ ఇప్పటికే నిన్ను నా ఛాందస భావాలు నూరిపోసి, చెడగొడ్తున్నానని, మీ డాడీకి యాంటీగా నిన్ను పెంచుతున్నాననీ, అపవాదువేస్తున్నారు నా మీద. ఈ సంబంధం నువ్వు నిరాకరించటానిక్కారణం నేనని ఇప్పుడు కొత్తనింద వేస్తారు మీ డాడీ, కానీ అలా అని నీకిష్టంలేకపోయినా, ఈ పెళ్ళికొప్పుకోమనటం లేదు. శాశ్వతమైన వైవాహిక బంధంలోకి ఆచి, తూచి అడుగెయ్యాలికానీ, పెద్దవాళ్ళ మాట తీసెయ్యలేకనో, మరో స్వార్థంతోనో, వైవాహిక బంధంలో ఇరుక్కుని, అందులో ఇమడలేక, బయటికి రాలేక చేసే బలవంత కాపురాలు మా కాపురంలాగే ఏడుస్తాయి. చిన్నప్పట్నుండే ప్రణయ్‌తో స్నేహం, చనువు వున్నందున నీకూ, అతడి పట్ల ఇష్టం వుండి వుండొచ్చని అనుకున్నానేగానీ అతడికీ, నీకూ అలవాట్లు అభిరుచుల్లో చాలా తేడా వుందని నాకూ తెల్సు. మీ డాడీకిష్టం లేకుండా, ఆయనకర్థాంగినయి, ఎంత సుఖపడ్డానో తెల్సీ, నీకిష్టంలేని పెళ్ళిని ఎందుకు సపోర్టు చేస్తాను?''

గదిలో నిద్రపోతున్నాడనుకున్న రాజగోపాల్ ఈ సంభాషణంతా విని, విసురుగా బయటికొచ్చి ''అయిందా! కూతురికి చేస్తున్న దుర్బోధ?'' అని క్రోధంగా జాహ్నవిని చూసి, వెంటనే శృతి నుద్దేశించి, ''శృతీ! ప్రణయ్ నీకన్ని విధాలా తగినవాడు. అతడు నిన్నిష్టపడ్తున్నాడంటే, అది నా అదృష్టంగా భావించి, పెళ్ళికి ఓ.కె. చెప్పేశాను. ఈ పెళ్ళి జరక్కబోతే, మా మధ్య వున్న బిజినెస్ టెరమ్స్ దెబ్బతింటాయి.


మీ అమ్మ తన అహంభావంతో మొదట్నుండీ నన్ను వ్యతిరేకిస్తూనే వస్తున్నది. తనకీ నాకూ మధ్య వున్న అంతరాలే మామధ్య అన్యోన్యతని చెరిపేశాయి.

మీకలాంటి సమస్యరాదు. ప్రణయ్‌కి నీకూ చదువు, స్టేటస్, అందం అన్నింటా సమతౌల్యముంది. పిచ్చి పిచ్చి అనుమానాలు పెట్టుకోకు. మీ అమ్మ నిన్నూ తన ఛాదస్తాలు నూరిపోసి పెంచింది. ఇక్కడా నామీద పగ సాధించింది. ఆ పనికిమాలిన సంగీతం బదులు చదుకోమన్నాను. పదిమందిలో స్టేజి లెక్కి ఆ సంగీత కచేరీలొద్దన్నాను. తన వ్యక్తిత్వాన్ని చంపుకోనంది. నాకు జలసీ అంది. అయినా, తనకి నేనేం తక్కువ చేశాను?''

''ఏం తక్కువ చేశారో మీ అంతరాత్మ నడగండి డాడీ! ఆమె మీకు తగదన్న నిర్లక్ష్యం చూపారేగానీ, ఆమెకి మీ ప్రేమానురాగాలు పంచారా? చదువురాని మొద్దని హేళన చేశారేగానీ, చదువుకోవటానికి మీ ప్రోత్సాహమందించారా? హైక్లాస్ సొసైటీలో మీ సంతోషాలు, సరదాలు, సుఖాలు మీరు చూసుకుంటుంటే, మీ నిర్లక్ష్యం వల్ల తన జీవితంలో చోటు చేసుకుంటున్న నిర్లిప్తతని, అశాంతినీ మర్చిపోవటానికి సంగీతాన్ని సాధ

## దటీజ్ హృతిక్

కన్నకొడుకు ఎన్ని కీర్తికిరీటాలు పొందినా ఏ తండ్రీ తన ఆనందాన్ని పైకి వ్యక్తంచేయలేరు. దానికి కారణాలెన్నో ఉంటాయి. ఇప్పుడు రాకేష్‌రోషన్ ఈ అవ్యక్తానుభూతిలో లీనమైపోయాడు. ఇటీవల విడుదలైన 'కోయి మిల్‌గయా'సినిమా హిట్ కావడంతో అంతా హృతిక్‌ని అభినందిస్తే తండ్రి మాత్రం తనకేమీ తెలియదన్నట్టు ఎంతో స్థితప్రజ్ఞతతో వ్యవహరిస్తున్నాడు. తన కొడుకులోని టాలెంట్‌ని చూసి లోలోన మురిసిపోతూ ముమ్ముందు లభించే విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. 'హృతిక్ ఇంకా ఎంతో సాధిస్తాడు. ఆ నమ్మకం నాకుంది. నా కొడుకు తన ప్రతిభతో హాలీవుడ్‌కి కూడా ఎదుగుతాడు' అంటున్నాడు రాకేష్. 'తండ్రి ప్రోత్సాహం తనకి కొండంత అండ' అంటున్నాడు హృతిక్. బావుంది ఇద్దరి వరస!



నంగా ఎంచుకుంది. వంటరితనాన్ని పోగొట్టుకుందుకు కచేరీలు చేసింది. తన వ్యక్తిత్వాన్ని చంపుకుని, మీ కిష్టమైనట్లలంకరించుకుని, మీరు 'కీ' ఇస్తే నడిచే బొమ్మలా మీతో పార్టీలకీ, ఫంక్షన్స్‌కీ ఎటెండు కాలేకపోయిందని, పనికిరాని పల్లెటూరి మొద్దన్నారుకానీ, వందలాది శ్రోతల్ని ముగ్ధుల్ని చేసిన ఆమె సంగీతాన్నెప్పుడైనా విన్నారా? పొగిడారా? లేదు. మీకు క్లాసికల్ మ్యూజిక్ నచ్చదు. ప్రణయ్‌కీ అంతే. రేపు పెళ్ళయ్యాక, అతడూ మీలాగే సంగీతాన్ని విమర్శిస్తాడు. నా మనసునీ, నా వీణనీ ముక్కలు చేస్తాడు. ప్రణయ్‌కీ, నాకు అన్నింటా సమతౌల్యముందన్నారు. కానీ మా అభిరుచులు, అభిప్రాయాలూ వేరు. భావాలు వేరు. ఇప్పుడే నా అభిరుచుల్ని గేలి చేస్తున్నవాడు రేపు పెళ్ళయ్యాక గౌరవిస్తాడా? ఏ భావ వైరుధ్యం మీకూ, అమ్మకీ మధ్య కలతల్ని సృష్టించి, మీమధ్య అన్యోన్యతని దూరం చేసిందో, అదే మా మధ్యా కలతలు పెంచగలదని ఎందుకాలోచించరు? అమ్మకి లేకపోయినా, వుందని మీరు నింద వేసిన అహంభావం ఆ కుటుంబంలో ప్రణయ్‌తో సహా అందర్లోనూ వుంది. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళనే, నిరంకుశ స్వభావం కల్గిన ప్రణయ్‌తో ఏకీభవిస్తూ, ప్రతిక్షణం నా వ్యక్తిత్వాన్ని చంపుకుంటూ బ్రతకలేను డాడీ.

నాలుగ్గోడల మధ్యా అనుక్షణం అభిప్రాయ భేదాల్తో కొట్టుకుంటూ, సమాజం కోసం అన్యోన్య దంపతుల్లా నాటకమాడటం మీకు చేతనయింది కానీ, నాకు కుదరదు. డాడీ! 'దాంపత్యం పరిమళించేది రెండు హృదయాల మధ్య కానీ, నాలుగ్గోడల మధ్య కాదన్న మాటకర్థం తెలిస్తే, ప్రణయ్‌ని నేను పెళ్ళి చేసుకుని తీరాలని శాసించరు.''

''శృతీ! ప్రహ్లాదరావ్ కుటుంబంతో మనకున్న వ్యాపార సంబంధాలు నీకు తెలీనివి కాదు. ప్రణయ్ నిన్ను ఇష్టపడ్తున్నాడు.

మనకిది మంచి అవకాశం.

ఈ పెళ్ళి ద్వారా, మా మధ్యవున్న బిజినెస్ టెరమ్స్ ఇంకా పటిష్టమవుతాయి.

నిన్ను పెంచి పెద్దచేసి, చదివించి ఇంతదాన్ని చేసింది మాకు నీతులు చెప్పమని కాదు. ఎంగేజిమెంటు డేటు ఫిక్సు చేశాం. నువ్వింకేం చెప్పొద్దు. ఈ పెళ్ళి జరిగితీరాలి'' తీవ్రంగా అన్నాడు రాజగోపాల్.

''డాడీ! చిన్ననాడు 'ఈ బొమ్మతో ఆడుకో' అన్నంత సులువుగా చదువుకుని, వ్యక్తిత్వమున్న యువతిగా ఎదిగిన కూతుర్ని 'ఈ వ్యక్తినే పెళ్ళి చేసుకో!' అని శాసించడం మీ నిరంకుశత్వాన్ని చాటుతోందేగాని, నా పట్ల మీకున్న ప్రేమాభిమానాలని కాదు. ప్రణయ్‌తో నాకున్న సారూప్యం స్టేటస్‌లోనే తప్ప, ఇంకెందులో వుంది? అతడి భావాలు, అభిరుచులు, అభిప్రాయాల్లో ఎందులో నాకు పోలికుంది?

అసలు కూతురిగా నా మనసేంటి? అభిరుచులేమిటి? అని ఎప్పుడైనా తెలుసుకున్నారా?

అసలు మీ భార్యని మీ సహధర్మచారిణిలా ఎప్పుడైనా చూశారా?

ఇక కూతురినేం అర్థం చేసుకోగలరు?

అందుకే, నా వ్యక్తిత్వాన్ని గౌరవించేవాడు, నన్ను నన్నుగా ఇష్టపడినవాడు, నా అభిప్రాయాలు, అభిరుచులతో సారూప్యమున్నవాడూ అయిన ప్రఫుల్‌ని పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకున్నాను. అతడు మీ స్టేటస్‌కి తగినవాడు కాకపోయినా, నాకన్ని విధాలా తగినవాడు, నేను కట్టుబట్టలతో ఈ గడపదాటినా ఆదరంగా అక్కున చేర్చుకోగలవాడు.

నా నిర్ణయం మిమ్మల్ని బాధిస్తే, క్షమించండి!'' బయట స్కూటర్ పై వెయిట్ చేస్తున్న ప్రఫుల్ వైపు గబగబా అడుగులేసింది శృతి, కూతురిచ్చిన ఆ షాక్ నుండి ఇంకా తేరుకోకుండానే. అప్రయత్నంగా తలెత్తిన రాజగోపాల్, ''జన్మనిచ్చామన్న అహంకారంతో, వాళ్ళ భవిష్యత్తుని కూడా శాసించాలనుకునే కన్నవాళ్ళకి పిల్లలు కూడా మంచి గుణపాఠం నేర్పగలరు.

ఇన్నేళ్ళ మీ జీవితంలోని తప్పుల్నీ, తప్పటడుగుల్నీ, మీ కూతురే మీకు తెలియ చెప్పిన ఈరోజు నాకు చాలా మంచి రోజు'' అన్న జాహ్నవి మాటల్తో మళ్ళీ తలదించుకున్నాడు.

★



## ఐస్ బేజార్

**వివేక్ ఒబెరాయ్‌కి ప్రమాదం జరిగినప్పటినుంచి ఐశ్వర్యారాయ్ చాలా బేజారైపోతోంది. మొన్నామధ్య సంజయ్‌లీలాభన్సాలీ కూడా ఆమెతో తమాషాలాడాడు. 'షారూక్ అంత మంచి మనిషికాదు. షారూక్ అల్లరి కుర్రాడు. అతనికి ఏమీతెలీదు. అతనూ నేనూ మంచి ఫ్రెండ్సమే కానీ ఇద్దరి మధ్య కొన్ని విషయాల్లో అభిప్రాయభేదాలొస్తాయి' అంటూ ఏవేవో చెప్పుకొచ్చేసరికి ఐస్ బేజారైపోయింది. అతను షారూక్‌ని పొగుడుతున్నాడో, షాకిస్తున్నాడో అర్థంకాలేదు. అంతా అయింతర్వాత భన్సాలీ నవ్వుతూ వెళ్ళిపోయాడట.**